క్లుప్తంగా

చలివేంద్రం ఏర్పాటు

పెనుకొండ: పట్టణంలో శ్రీకృష్ణదేవరాయ సర్కిల్లో ఆదివారం సత్యసాయి సేవా సమితి ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు చేశారు. వేసవి తీవ్రతంగా ఉన్న నేపథ్యంలో గ్రామీణ ప్రజలు, వృద్ధులు, వ్యాపారులు, తదితరులు ఇబ్బంది పడకుండా చలివేంద్రం ఏర్పాటు చేసినట్లు సేవా సమితి సభ్యులు పేర్కొన్నారు. కార్యక్రమంలో ఏజీపీ భాస్కరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రేషన్ బియ్యం సీజ్



పట్టుకున్న రేషన్ బియ్యాన్ని చూపుతున్న విజిలెన్స్ అధికారులు

గోరంట్ల: ధర్మవరం నుంచి కర్ణాటక రాష్ట్రానికి అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యాన్ని ఆదివారం మండల పరిధిలోని కొండాపురం క్రాస్ వద్ద విజిలెన్స్ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. ఐచర్లో తరలిస్తున్న 140 క్వింటాళ్ల బియ్యాన్ని సీజ్ చేసి గోరంట్ల పోలీసుస్టేషన్లో అప్పగించారు. ధర్మవరానికి చెందిన సుబ్బరాయుడు, బాలు, ఎర్రకుంటకు చెందిన బోయ నరసింహులు, రాప్తాడుకు చెందిన కిరణ్కుమార్రెడ్డిలపై కేసు నమోదు చేసినట్లు విజిలెన్స్ అధికారి రామరావు తెలిపారు.

ద్విచక్ర వాహనం బోల్తా

గోరంట్ల: మండల పరిధిలోని పులేరు సమీపంలో ఆదివారం సాయంత్రం ద్విచక్ర వాహనం అదుపు తప్పి బోల్తాపడింది. బూదిలివాండ్లపల్లి గ్రామానికి చెందిన రంగారెడ్డి, మృత్యుంజయరెడ్డి కర్ణాటక రాష్ట్రం నుంచి గోరంట్ల వైపునకు వస్తుండగా ఈ ఘటన చోటు చేసుకుంది. వారిద్దరూ తీవ్రంగా గాయపడటంతో హిందూపురం ఆస్పత్రికి తరలించారు.

చెంచుల సామాజిక, ఆర్థిక పరిస్థితులపై అధ్యయనం

- మడకశిర విద్యార్థికి ఎంఫిల్ పట్టా



శంకరనారాయణ

మడకశిర: మడకశిర మండలం చందకచర్లకు చెందిన శంకర నారాయణ అనే విద్యార్థి శ్రీశైలం మండలంలో నివసిస్తున్న చెంచుల సామాజిక, ఆర్థిక పరిస్థితులపై అధ్యయనం పూర్తి చేశారు. ఈనేపథ్యంలో శ్రీపొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం శంకరనారాయణకు ఎంఫిల్ పట్టా (మాస్టర్ ఆఫ్ ఫిలాసఫీ) ఇచ్చి గౌరవించింది. ఆచార్య పెదారపు చెన్నారెడ్డి పర్యవేక్షణలో ఆయన ఈ అధ్యయనాన్ని పూర్తి చేశారు.

సమస్యలు పరిష్కరించండి

పెనుకొండ: భవన నిర్మాణ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని సీపీఐ జిల్లా కార్యదర్శి శ్రీరాములు పేర్కొన్నారు. పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఆదివారం సీపీఐ అనుబంధ సంస్థ ఏఐటీయూసీ, భవన నిర్మాణ కార్మిక సంఘం ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. నాయకులు రామచంద్ర, నరసింహ, వెంకటేసులు, క్రిష్టప్ప, వెంకటరాముడు, వెంకటలక్ష్మమ్మ తదితరులు పాల్గొన్నారు.

అగ్ని ప్రమాదాల నివారణపై అవగాహన



అగ్ని ప్రమాదాల నివారణపై అవగాహన కల్పిస్తున్న దృశ్యం

హిందూపురం: అగ్ని ప్రమాదాల నివారణపై ప్రతిఒక్కరూ అవగాహన పెంచుకోవాల్సిన అవసరం ఉందని హిందూపురం ఫైర్స్టేషన్ ఆఫీసర్ ప్రభాకర్ అన్నారు. అగ్నిమాపకశాఖ వారోత్సవాల్లో భాగంగా ఆదివారం త్యాగరాజనగర్, ఆర్టీసీ కాలనీల్లో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో కాలనీ వాసులు, అగ్నిమాపక సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.
మడకశిర: పట్టణంలోని శివాపురం కాలనీలో ఆదివారం ఫైర్ సిబ్బంది అగ్ని ప్రమాదాల నివారణపై మహిళలకు అవగాహన కల్పించారు. అగ్ని ప్రమాదాలు జరగకుండా ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో అవగాహన కల్పించారు. ఫైర్ ఆఫీసర్ విజయకుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

సజావుగా ప్రవేశ పరీక్ష

లేపాక్షి: మహాత్మ జ్యోతిరావు పూలే ఆంధ్రప్రదేశ్ గురుకుల పాఠశాలలో ఐదో తరగతి ప్రవేశ పరీక్ష ఆదివారం ప్రశాంతంగా నిర్వహించినట్లు జిల్లా గురుకుల పాఠశాలల కన్వీనర్ ప్రసాద్ తెలిపారు. జిల్లా వ్యాప్తంగా 3,631 మంది విద్యార్థులకుగాను 3,209 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యారని, 422 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారని పేర్కొన్నారు.
హిందూపురం టౌన్: పట్టణంలోని ఇందిరనగర్లోని బీసీ బాలుర వసతి గృహంలో ఆదివారం బీసీ గురుకులాల్లో 5వ తరగతి ప్రవేశానికి నిర్వహించిన పరీక్ష సజావుగా సాగింది. బీసీ బాలుర వసతి గృహం సెంటర్ పరిధిలో 183 మంది విద్యార్థులకు 162 మంది విద్యార్థులు పరీక్షకు హాజరయ్యారని, 21 మంది విద్యార్థులు గైర్హాజరైనట్లు పరీక్ష కేంద్రం చీఫ్ సూపరింటెండెంట్ ఓబుళరెడ్డి తెలిపారు.

జగనన్నతోనే పేదల జీవితాలకు భరోసా

- ఎమ్మెల్యే డాక్టర్ తిప్పేస్వామి

మడకశిరరూరల్: ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్రెడ్డి అమలు చేసిన సంక్షేమ పథకాల ద్వారా లబ్ధి పొందిన ప్రతి ఇంటి నుంచి జగనన్నకు పార్టీలకు అతీతంగా మద్దతు పెరిగిందని ఎమ్మెల్యే తిప్పేస్వామి పేర్కొన్నారు. ఆమిదాలగొంది గ్రామ సచివాలయం పరిధిలోని తిరుమలదేవరపల్లి గ్రామంలో ఆదివారం జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమంలో ఎమ్మెల్యే తిప్పేస్వామి పాల్గొన్నారు. ఇందులో భాగంగానే ఇంటింటికీ వెళ్లి వైఎస్సార్సీపీ ప్రభుత్వ హయాంలో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు. లబ్ధిదారుల అనుమతితో ఇంటి తలుపునకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్ ఉన్న స్టిక్కర్ను అతికించారు. ఐదు ప్రశ్నలు అడిగి వివరాలను నమోదు చేసుకున్నారు. గత తెలుగుదేశం ప్రభుత్వం... ప్రసుత్త వైఎస్సార్సీపీ ప్రభుత్వంలో సంక్షేమ పథకాల మధ్య ఉన్న తేడాలను ప్రజలకు వివరించారు. వైఎస్సార్సీపీ ప్రభుత్వంలో పారదర్శకంగా ఇంటి వద్దకే సంక్షేమ పథకాలను అందిస్తున్నారని, ఇలా మంచి చేసే ప్రభుత్వానికే తమ మద్దతు ఉంటుందని ప్రజలు ఎమ్మెల్యేకు తెలిపారు. ఎమ్మెల్యే తిప్పేస్వామి మాట్లాడుతూ అధికారంలోకి వచ్చిన మూడు సంవత్సరాల్లోనే ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్రెడ్డి ప్రజలకు ఇచ్చిన హామీలను 96 శాతం నెరవేర్చారని తెలిపారు. పార్టీలకు అతీతంగా అర్హత ఉన్న అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాల అందించిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్రెడ్డిని మరోసారి సీఎంగా ఆశీర్వదించాలని విజ్ఞప్తి చేశారు. జగనన్నతో పేదల జీవితాలకు భరోసా దక్కిందన్నారు. ఈనెల 20 వరకు విజయవంతంగా జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమాన్ని నిర్వహించాలని కన్వీనర్లు, గృహసారథులకు సూచించారు. కార్యక్రమంలో రాష్ట్ర వక్కలిగ కార్పొరేషన్ చైర్పర్సన్ నళిని, ఎంపీపీ కవిత, సర్పంచ్ గీత, జెడ్పీటీసీ సరోజమ్మ, వైఎస్ ఎంపీపీ మూర్తి, సింగల్విండో అధ్యక్షుడు రామిరెడ్డి, మండల జేసీఎస్ కన్వీనర్ నాగేంద్రయాదవ్ సచివాలయ కన్వీనర్లు, గృహసారథులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.
రొద్దం: మండల వ్యాప్తంగా 'జగనన్నే మా భవిష్యత్' కార్యక్రమం చురుగ్గా సాగుతోంది. ఆదివారం సాయంత్రం పలు గ్రామాల్లో సర్పంచులు, ఎంపీటీసీలు, సచివాలయ కన్వీనర్లు, గృహసారథులు కలసి ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం చేపడుతున్న అనేక సంక్షేమ పథకాలు, వారు పొందిన లబ్ధిని వివరించారు. మళ్లీ జగనన్న ముఖ్యమంత్రి అయితేనే పథకాలు సక్రమంగా అందుతాయని వివరించారు.



మడకశిర: తిరుమలదేవరపల్లిలో వివరాలను నమోదు చేస్తున్న ఎమ్మెల్యే తిప్పేస్వామి

అమరాపురం: మండలంలోని గ్రామ సచివాలయం పరిధిలోని గ్రామాల్లో ఆదివారం జోరుగా జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమం జరిగింది. గ్రామాల్లో సచివాలయ కన్వీనర్లు, గృహసారథులు, నాయకులు కలిసి ఇంటింటికీ వెళ్లి సంక్షేమ పథకాలను వివరించి వారి అనుమతితో ఇంటింటికీ స్టిక్కర్ను అతికించి ఐదు ప్రశ్నలు అడిగి వివరాలను సేకరించారు. ప్రతి ఇంటి వారు వైఎస్సార్సీపీ ప్రభుత్వానికి సంపూర్ణ మద్దతు తెలిపారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ స్వారక్క, కన్వీనర్లు, గృహసారథులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.
చిలమత్తూరు: మండలంలో జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమం జోరుగా సాగుతోంది. ఆదివారం మండలంలోని వైఎస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు ఆయా గ్రామాల్లో పర్యటిస్తూ ఇంటింటికీ తిరిగి సీఎం జగన్మోహన్రెడ్డి అమలు చేసిన సంక్షేమ పథకాలను వివరించారు. అనంతరం మా నమ్మకం నువ్వే జగన్ అనే స్టిక్కర్లను అతికించారు. మండలంలోని సంజీవరాయునిపల్లి, కొత్తచామలపల్లి గ్రామాల్లో ఎంపీటీసీ రాఘవేంద్రరెడ్డి, యువజన విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సురేష్కుమార్రెడ్డి ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని నిర్వహించారు. అదే విధంగా మండల కేంద్రంలో నయీముల్లా, పలువురు మైనార్టీ నాయకులు కార్యక్రమం చేపట్టారు. సోమఘట్టలో పలువురు నాయకులు కార్యక్రమాన్ని నిర్వహించారు.
పరిగి: అడక్కుండానే అన్ని ఇచ్చి, తమ కుటుంబాలను ఆదుకుంటున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్రెడ్డి రుణం తీర్చుకోలేమని, తమ ప్రాణాలున్నంత వరకూ ఆయనే ముఖ్యమంత్రిగా కొనసాగాలని ఆకాంక్షిస్తున్నట్లు మండల ప్రజలు తెలిపారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమం ఆదివారం మండలంలోని పలు గ్రామాల్లో వైఎస్సార్సీపీ నాయకుల ఆధ్వర్యంలో సచివాలయ కన్వీనర్లు, గృహసారథులు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల లబ్ధిని వివరించడంతో పాటు రాష్ట్రంలో వైఎస్సార్సీపీ ప్రభుత్వంపై అభిప్రాయ సేకరణ చేపట్టారు. ఈ సందర్భంగా ప్రజలతో 82960 82960 నంబరుకు మిస్డ్ కాల్ ఇప్పించారు. ఆయా కార్యక్రమాల్లో సర్పంచ్లు, ఎంపీటీసీ సభ్యులు, వలెంటీర్లు, వైఎస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.
లేపాక్షి: మండలంలోని చోళసముద్రం, కోడిపల్లి గ్రామాల్లో జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించారు. ప్రతి ఇంటికీ వైఎస్సార్సీపీ నాయకులు, గృహ సారథులు వెళ్లి ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలను వివరించారు. లబ్ధి పొందిన ఇళ్ల వద్దకు వెళ్లి స్టిక్కర్లు అతికించారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ని మరోసారి ఆశీర్వాదించాలని ప్రజలను కోరారు. వైఎస్సార్సీపీతోనే అభివృద్ధి సాధ్యమని వారికి వివరించారు. కార్యక్రమంలో వైఎస్సార్సీపీ మండల కన్వీనర్ నారాయణస్వామి, సర్పంచ్ మంజునాథ్, వైఎస్సార్సీపీ నాయకులు మోహన్, చంద్ర, కేశవరెడ్డి, అనిల్, రామాంజి, అశ్వర్థరెడ్డి, నాగభూషణ, నరసింహులు, బాలు, హరి, గురు రాజ్ తదితరులు పాల్గొన్నారు.
హిందూపురం: ముఖ్యమంత్రి వైఎస్ జగన్ జనరంజక పాలన అందిస్తూ ప్రతి గడపకూ సంక్షేమ పథకాలను అందిస్తున్నారని పలువురు కౌన్సిలర్లు, వైఎస్సార్సీపీ నాయకులు అన్నారు. ఆదివారం మున్సిపాల్టీ పరిధిలోని 5, 10, 11, 13, 14, 25, 27, 30, 32, 38 వార్డుల్లో ఆయా వార్డు కౌన్సిలర్లతో పాటు గృహసారథులు, కన్వీనర్లు, నాయకులు కలిసి జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమాన్ని నిర్వహించారు. దేశంలో ఏరాష్ట్రంలో లేని విధంగా గ్రామవార్డు సచివాలయాల వ్యవస్థను అమలుచేసి లక్షలాది మంది నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించడంతో పాటు సంక్షేమ ఫలాలను ఇంటి ముంగిటకే చేర్చిన ముఖ్యమంత్రి జగన్మోహన్రెడ్డి అని ప్రజలకు వివరించారు. టీడీపీ నాయకులు అబద్దాపు మాటలతో ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నం చేస్తున్నా ప్రజలందరూ జగనన్నే మా భవిష్యత్తు అంటూ ముక్తకంఠంతో నినాదిస్తున్నారని నాయకులు పేర్కొన్నారు.
పెనుకొండ రూరల్: మండలంలోని గుట్టూరూ, నాగళూరు, అడదాకులపల్లి, వెంకటగిరి పాళ్యం, గోనిపేట, శెట్టిపల్లి, మునిమడుగు గ్రామాల్లో ఆదివారం జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. గృహసారథులు, సచివాలయ కన్వీనర్లు, వైఎస్సార్సీపీ నాయకులు ఇంటింటికీ వెళ్లి సంక్షేమ లబ్ధిని వివరించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ శ్రీరాములు, సర్పంచ్ నాగరత్నమ్మ, ఎంపీటీసీ నిర్మల తదితరులు పాల్గొన్నారు.



పరిగి: శ్రీరంగరాజుపల్లిలో జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమం నిర్వహిస్తున్న దృశ్యం



లేపాక్షి : చోళసముద్రంలో జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు



అమరాపురం: అలదపల్లిలో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న గృహసారథులు

నేడు యథావిధిగా స్పందన

రొళ్ల: మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు సోమవారం ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం 1.30 గంటల వరకు యథావిధిగా స్పందన కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు తహసీల్దార్ హసీనా సుల్తానా తెలిపారు. అలాగే మధ్యాహ్నం 3 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు అన్ని సచివాలయాల్లో స్పందన కార్యక్రమం ఉంటుందని ఎంపీడీఓ రామారావు తెలిపారు. ప్రజలు తమ సమస్యలు ఏమైనా ఉంటే అర్జీల ద్వారా స్పందనలో సమర్పించుకోవాలని కోరారు.

నేడు గడప గడపకూ మన ప్రభుత్వం

పెనుకొండ: పట్టణంలోని 8వ వార్డు హెచ్ఎంటీ ఆల్విన్ కాలనీలో సోమవారం ఉదయం 7 గంటల నుంచి ఎమ్మెల్యే మాలగుండ్ల శంకరనారాయణ ఆధ్వర్యంలో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించనున్నట్లు నగర పంచాయతీ కమిషనర్ వంశీకృష్ణ భార్గవ్ తెలిపారు.

జోరుగా ఎన్నికల ప్రచారం



ఓటర్లను అభ్యర్థిస్తున్న బీజేపీ అభ్యర్థి కృష్ణానాయక్

పావగడ: స్థానిక విధాన సభ క్షేత్రం బీజేపీ అభ్యర్థి లాయర్ కృష్ణానాయక్ జోరుగా ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్నారు. నాగేనహళ్లి తండా, ఉప్పారహళ్లి తండాల్లో ఆదివారం నిర్వహించిన ఎన్నికలలో భాగంగా ఇంటింటి ప్రచారం చేపట్టారు. బీజేపీ తోనే రాష్ట్రంలో సుస్థిర ప్రభుత్వం ఏర్పడుతుందన్నారు. వచ్చే ఎన్నికల్లో బీజేపీ పూర్తి మెజార్టీ సాధించి అధికార పగ్గాలు చేపట్టడం ఖాయమన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన జలజీవన్ మిషన్ పథకంతో ప్రతి గ్రామంలో ఇంటింటికీ తాగు నీరు అందిస్తామన్నారు.

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

- ఎమ్మెల్యే తిప్పేస్వామి

మడకశిరరూరల్: 'ప్రజల సంక్షేమం, అభివృద్ధే లక్ష్యంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్రెడ్డి పాలన సాగిస్తున్నారు. పార్టీలకు అతీతంగా అర్హులందరికీ సంక్షేమ పథకాలను మంజూరు చేస్తున్నారు'. అని లబ్ధిదారులు, మహిళలు తెలిపారు. ఆమిదాలగొంది గ్రామ సచివాలయం పరిధిలోని టీడీపల్లిలో ఆదివారం గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎమ్మెల్యే తిప్పేస్వామి ఇంటింటికీ వెళ్లి అభివృద్ధి, సంక్షేమ పథకాలను వివరించారు. స్థానిక సమస్యలను అడిగి తెలుసుకొని పరిష్కారానికి హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే తిప్పేస్వామి మాట్లాడుతూ పక్కాగా సంక్షేమ ఫలాలను అందిస్తుండటంతో గడప గడపకూ కార్యక్రమంలో అన్నివర్గాల ప్రజలు సంతృప్తి వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. గ్రామంలో తాగునీటి సమస్య లేకుండా పరిష్కరించాలని అధికారులకు సూచించారు. కార్యక్రమంలో రాష్ట్ర వక్కలిగ కార్పొరేషన్ చైర్పర్సన్ డాక్టర్ నళిని, ఎంపీపీ కవిత, జెడ్పీటీసీ సరోజమ్మ, సర్పంచ్ గీత, సింగల్ విండో అధ్యక్షులు రామిరెడ్డి, వైస్ ఎంపీపీ మూర్తి, మండల జేసీఎస్ కన్వీనర్ నాగేంద్రయాదవ్, జిల్లా ఎస్సీ సెల్ కార్యదర్శి మంజునాథ్, మాజీ ఎంపీపీ బజ్జప్ప, వివిధ కమిటీల నాయకులు సత్యనరాయణ, జమ్మానిపల్లి మూర్తి, రంగనాథ్, జయరాజ్, పట్టీరప్ప, మెళవాయి రంగనాథ్, మంజు, శ్రీరారమప్ప తదితరులు పాల్గొన్నారు.



టీడీపల్లిలో గడప గడపకూ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే తిప్పేస్వామి

21 మందికి ఉద్యోగాలు

మడకశిర: మండలంలోని గుండుమల ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలకు చెందిన 21 మంది విద్యార్థులు ప్రాంగణ నియామకంలో ఉద్యోగాలకు ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ శివకుమారి ఒక ప్రకటనలో తెలిపారు. చెన్నైకు చెందిన రాయల్ ఎన్ఫీల్డ్ అకాడమీ ఫర్ టెక్నికల్ స్కిల్స్ సంస్థ నిర్వహించిన ప్రాంగణ నియామకాల్లో విద్యార్థులు ప్రతిభ చూపారని పేర్కొన్నారు. ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజినీరింగ్ విభాగానికి చెందిన 21 మంది విద్యార్థులు ఉద్యోగాలకు ఎంపికయ్యారని తెలిపారు. వారికి కంపెనీ ప్రతినిధులు అరుణ్కుమార్, రాజారామ్ నియామక పత్రాలు అందించారన్నారు. వారు శిక్షణ పూర్తి చేసుకున్న తర్వాత చెన్నై సమీపంలోని రాయల్ ఎన్ఫీల్డ్ యూనిట్లో విధులు నిర్వహించాల్సి ఉంటుందని చెప్పారు. వారికి నెలకు రూ.17,300 చొప్పున జీతం, ఏడాదికోసారి రూ.12 వేల చొప్పున అదనపు పారితోషికం, ఉచిత భోజనం ,రవాణా సౌకర్యం కూడా కల్పిస్తారన్నారు. ఈ ఎంపిక ప్రక్రియలో ప్రాంగణ నియామక అధికారి రూపేష్కుమార్ తదితరులు పాల్గొన్నారు.



నియామక పత్రాలతో అభ్యర్థులు

ఉచిత వైద్య శిబిరానికి స్పందన

పరిగి: మండలంలోని హొన్నంపల్లిలో ఆదివారం నిర్వహించిన ఉచిత గుండె వైద్య శిబిరానికి స్పందన లభించింది. అనంతపురం కిమ్స్ సవీరా ఆస్పత్రి సౌజన్యంతో హిందూపురం ఎంహెచ్ఈడబ్ల్యూ ట్రస్టు ఆధ్వర్యంలో జరిగిన వైద్య శిబిరాన్ని స్థానిక సర్పంచ్ మంజునాథ్రెడ్డి, ఎంపీపీ సవిత ప్రభాకర్ చేతుల మీదుగా ప్రారంభించారు. వైద్యులు 165 మందికి గుండె పరీక్షలు, 108 సాధారణ వైద్య పరీక్షలు నిర్వహించి పాతిక మందిని శస్త్ర చికిత్సలకై సిఫార్సు చేశారు. అలాగే మండలంలోని ఊటుకూరులో సర్పంచ్ దిలీప్, ఎంపీటీసీ అమరావతి ఆధ్వర్యంలో ఉచిత గుండె వైద్య శిబిరం నిర్వహించారు.

ఏపీ టూరిజం హోటల్ వద్ద చెట్లు దగ్ధం



అగ్నికి ఆహుతవుతున్న చెట్లు

చిలమత్తూరు: మండలంలోని కొడికొండ చెక్ పోస్టులో ఏపీ టూరిజం హోటల్ పరిసరాల్లో ఆదివారం గుర్తుతెలియని వ్యక్తులు నిప్పు పెట్టారు. దీంతో హోటల్ పరిసరాల్లో ఉన్న చెట్లు అగ్నికి ఆహుతయ్యాయి. కొన్నేళ్లుగా హోటల్ నిర్వహణ ఆగిపోవడంతో మొత్తం పరిసరాలు అపరిశుభ్రంగా తయారయ్యాయని, ఆకతాయిల చేష్టల వల్ల చెట్లు కాలిపోయాయని స్థానికులు తెలిపారు.

ముస్లిం,మైనార్టీలకు జగనన్న పెద్దపీట



సోమందేపల్లి: భోజనం వడ్డిస్తున్న ఎమ్మెల్యే శంకర నారాయణ



ఇఫ్తార్ విందులో పాల్గొన్న ఎమ్మెల్సీ మహమ్మద్ ఇక్బాల్

సోమందేపల్లి: ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్రెడ్డి ముస్లిం, మైనార్టీలకు అన్ని విధాలా అండగా ఉన్నారని ఎమ్మెల్యే మాలగుండ్ల శంకరనారాయణ తెలిపారు. మండల కేంద్రంలో ఆదివారం సాయంత్రం ముస్లింలకు ఇఫ్తార్ విందు ఇచ్చారు. ప్రత్యేక ప్రార్థనల అనంతరం ఎమ్మెల్యేను ముస్లింలు ఘనంగా సత్కరించారు. వైఎస్సార్సీపీ మండల కన్వీనర్ నారాయణరెడ్డి, మాజీ కన్వీనర్ వెంకటరత్నం, జెడ్పీటీసీ అశోక్, వైస్ సర్పంచ్ వేణు, మండల కోఆప్షన్ సభ్యుడు రఫీక్, మైనార్టీ సెల్ కన్వీనర్ ఇమామ్వలి, సర్పంచ్ జిలాన్ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

రంజాన్ తోఫా పంపిణీ

పెనుకొండ రూరల్: మండలంలోని గుట్టురూలో ఎమ్మెల్యే శంకర నారాయణ చేతుల మీదుగా ఆదివారం సాయంత్రం జామియా మసీదులో జెడ్పీటీసీ శ్రీరాములు ఆధ్వర్యంలో 150 పేద ముస్లిం కుటుంబాలకు రంజాన్ తోఫా అందించారు. ఎంపీపీ గీత, సర్పంచ్ నాగరత్నమ్మ, ఎంపీటీసీ నిర్మల, ముస్లిం మత పెద్దలు బషీర్సాబ్, నజీర్ తదితరులు పాల్గొన్నారు.
హిందూపురం: మండలంలోని సంతేబిదనూర్ గ్రామంలో ఆదివారం రాత్రి సర్పంచ్ లలితా రాము ఆధ్వర్యంలో నిర్వహించిన ఇఫ్తార్ విందు కార్యక్రమంలో ఎమ్మెల్సీ మహమ్మద్ ఇక్బాల్ పాల్గొన్నారు. మసీదులో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించిన తర్వాత విందు కార్యక్రమం జరిగింది. మున్సిపల్ వైస్ చైర్మన్ జబీవుల్లా, కౌన్సిలర్ ఆయుబ్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా అంబేడ్కర్ జయంతి

అమరాపురం: మండలంలోని తమ్మడేపల్లిలో ఆదివారం దళిత సంఘం నాయకులు ఘనంగా డాక్టర్ అంబేడ్కర్ జయంతిని నిర్వహించారు. అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా అంబేడ్కర్ ఆశయ సాధనకై కృషి చేయాలని దళిత సంఘం నాయకులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో యువకులు, దళితులు పాల్గొన్నారు.



తమ్మడేపల్లిలో అంబేడ్కర్ జయంతి వేడుకలను జరుపుకుంటున్న దృశ్యం

నోరూరిస్తున్న హలీమ్

- రంజాన్ మాసం సందర్భంగా అన్ని ప్రధాన పట్టణాల్లో అమ్మకాలు
- అందుబాటులో మటన్, చికెన్ ఫ్లేవర్లు

హిందూపురం: రంజాన్ మాసం కోసం ముస్లింలు ఎంతగా ఎదురు చూస్తారో అంతకంటే ఎక్కువ ఇతర మతాల వాళ్లు కూడా ఎదురు చూస్తారు. అలా ఎదురు చూసేలా చేసి రంజాన్ మాసాన్ని అందరి మనస్సులో ప్రత్యేక నిలబెట్టింది మాత్రం రంజాన్ స్పెషల్ హలీమ్. రోజంతా కఠోర దీక్ష చేసి రోజా ఉండే ముస్లింలు బలం కోసం తీసుకునే ఈ ఆహారం అన్ని మతాల వారికి ప్రీతిపాత్రమైన ఆహారం. రంజాన్ మాసంలో ఎక్కడ చూసినా హలీం ఘుమఘుమలే .. హలీం విక్రయ కేంద్రాల్లో ముస్లిమ్స్ కంటే ఎక్కువగా ఇతర మతాల వాళ్లే దర్శనమిస్తారంటే దాని గొప్పతనం అర్థం చేసుకోవచ్చు.

పెరిగిన విక్రయాలు

కొన్నేళ్ల క్రితం హైదరాబాద్లోనే ఎక్కువగా హలీమ్ దొరికేది. జిల్లా వాసులు అప్పుడప్పుడూ హైదరాబాద్కు వెళ్లి మరీ హలీమ్ రుచులు ఆస్వాదించే వారు. అయితే ప్రస్తుతం ఉమ్మడి అనంతపురం జిల్లాలోని అనంతపురం, హిందూపురం, కదిరి, ధర్మవరం, గుంతకల్లు ప్రాంతాల్లో కూడా డిమాండ్ అనుగుణంగా హలీమ్ను తయారుచేసి విక్రయిస్తున్నారు. హిందూపురంలోని ఆర్పీజీటీ రోడ్డులోని హైదరాబాద్ బిర్యానీ సెంటర్, సబ్రిజిస్టర్ ఆఫీసు వద్ద సాయంత్రం నుంచి హలీమ్ విక్రయాలు సాగుతున్నాయి.

మటన్, చికెన్ రుచులతో..

చాలా మంది మటన్ హలీమ్ను తినడానికే ఇష్టపడుతుంటారు. అయితే కొందరు చికెన్ హలీమ్ వైపే మొగ్గుచూపుతుండటంతో ఇప్పుడు అన్ని చోట్లా మటన్, చికెన్ ఫ్లేవర్లలో హలీమ్ అందుబాటులో ఉంచుతున్నారు. మటన్ హలీమ్ను రూ.200 నుంచి రూ.250 మధ్య విక్రయిస్తున్నారు. అలాగే చికెన్ హలీమ్ను రూ.220 కు అమ్ముతున్నారు.



హలీమ్ సప్లయ్ చేస్తున్న హోటల్ నిర్వాహకులు



హలీమ్ ఆరగిస్తున్న యువకులు

అన్ని వర్గాల వారూ వస్తున్నారు



హిందూపురం పట్టణంలో నాలుగైదు ఏళ్లుగా రంజాన్ మాసంలో ప్రత్యేకంగా హలీమ్ను తయారు చేసి విక్రస్తున్నాం. ముస్లిం సోదరులే కాకుండా వివిధ వర్గాల ప్రజలు, యువత హలీమ్ను ఆస్వాదించడానికి ఆసక్తి చూపుతున్నారు. వ్యాపారం కూడా బాగానే ఉంది. ప్రజలకు అభిరుచికి అనుగుణంగా మటన్, చికెన్ హలీమ్ను విక్రయిస్తున్నాం.

– మున్వర్, హోటల్ విక్రయదారుడు, హిందూపురం

హలీమ్ చాలా బాగుంటుంది



నేను హిందూపురం సమీపంలోని కంపెనీలో పనిచేస్తున్నాను. సమయం దొరికినప్పుడల్లా పట్టణానికి వచ్చి హలీమ్ ఆరగిస్తుంటాను. హలీం రుచి చాలా బాగుంటుంది. అంతేగాక బలమైన ఆహారం. రంజాన్ మాసంలో ఉపవాసాలు ఉన్న వారు హలీం తప్పక తింటారు. వారితో పాటు అన్ని వర్గాల వారికీ హలీమ్ అంటే ఎప్పుడూ ప్రత్యేకమే.

– రోహిల్, మదనపల్లి

మూర్ఛవ్యాధిగ్రస్తులు జాగ్రత్తలు తీసుకోవాలి

హిందూపురం: మూర్ఛవ్యాధిగ్రస్తులు వేగంగా తిరిగే యంత్రాల వద్ద జాగ్రత్తలు పాటించాలని, ముఖ్యంగా వీరు నిప్పు దగ్గర, నీటి ప్రవాహాలు, ఎత్తైన ప్రదేశాల వద్ద వెళ్లడం మంచిదికాదని జేవీవీ జిల్లా కార్యదర్శి డాక్టర్ ఈటీ రాంమూర్తి తెలిపారు. జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక అల్హిలాల్ స్కూల్లో ఉచిత మూర్ఛవ్యాధి చికిత్స శిబిరం జరిగింది. ఈ సందర్భంగా రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించి రెండు నెలలకు సరిపడే మందులు ఉచితంగా అందించారు. కార్యక్రమంలో జేవీవీ సభ్యులు రామకృష్ణ, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.